సాక్షి
ఏలూరు
శుక్రవారం । 17 । మార్చి । 2023



పాలిటెక్నిక్‌ విద్యార్థుల ప్రతిభ

మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలోని వ్యవసాయ పాలిటెక్నిక్‌ విద్యార్థులు స్పోర్ట్స్, గేమ్స్, కల్చరల్‌ అండ్‌ లిటరసీ మీట్‌లో ప్రతిభ చూపారు. 8లో ▶



ఉగాది వేడుకలకు ముస్తాబు

ద్వారకాతిరుమల చినవెంకన్న క్షేత్రం ఉగాది వేడుకలకు ముస్తాబవుతోంది. స్థానిక ఉగాది మండపాన్ని రంగులతో ముస్తాబుచేశారు. 8లో ▶

నిండైన నిద్ర.. ఆరోగ్యానికి రక్ష

మనిషి ఆరోగ్య పరిరక్షణకు నిద్ర దోహదపడుతుంది. తద్వారా మిగిలిన సమయాన్ని ఆరోగ్యంగా, ఉత్సాహంగా గడపడానికి అవకాశం కల్పిస్తుంది. నిద్ర అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించడం తప్పనిసరి. 8లో



న్యూస్‌రీల్‌

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు



అమరజీవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్‌ ప్రసన్న వెంకటేష్, అధికారులు

ఏలూరు(మెట్రో): అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శనీయులని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని యువత అన్ని రంగాల్లో రాణించాలని ఎన్నికల పరిశీలకులు, స్కూల్‌ ఎడ్యుకేషన్‌ కమిషనర్‌ ఎస్‌.సురేష్‌కుమార్‌ అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని ఏలూరు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో అమరజీవి చిత్రపటానికి కలెక్టర్‌ ప్రసన్న వెంకటేష్, జాయింట్‌ కలెక్టర్‌ పి.అరుణ్‌బాబుతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ ప్రసన్న వెంకటేష్‌ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులన్నారు. డీఆర్వో ఏవీఎస్‌ఎస్‌ మూర్తి, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్, ఆర్డీఓలు కె.పెంచల కిషోర్, మల్లిబాబు, ఏలూరు డీఎస్పీ పైడేశ్వరరావు, జిల్లా ఎక్సైజ్‌ సూపరింటెండెంట్‌ బాలకృష్ణన్, డీఆర్‌డీఏ పీడీ ఆర్‌.విజయరాజు, సోషల్‌ వెల్ఫేర్‌ జేడీ మధుసూదనరావు, డ్వామా పీడీ డి.రాంబాబు, తహసీల్దార్‌ సోమశేఖర్‌ పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు వేగిరపర్చాలి



గురుకుల పాఠశాల భవనాలను పరిశీలిస్తున్న ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎండీ దీవన్‌రెడ్డి

చింతలపూడి: సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల భవనాలను ఆగస్టు నాటికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నట్టు ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎండీ సి.దీవన్‌రెడ్డి అన్నారు. స్థానిక బాలుర గురుకుల పాఠశాల భవనాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన నిర్మాణాలు నిలిచిపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పదేళ్ల క్రితం మంజూరైన భవనాల నిర్మాణం పలు కారణాలతో నిలిచిపోయిందని, విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా నిర్మాణాన్ని పూర్తిచేయడానికి ఆదేశించామన్నారు. ప్రస్తుతం భవనాల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని, భవనాలను పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులను తరలిస్తామని తెలిపారు. చీఫ్‌ ఇంజినీర్‌ బి.గోపీచంద్, ఎగ్జిక్యూటివ్‌ ఇంజినీర్‌ బి.అనిల్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్‌ ఇంజినీర్‌ ఎ.కోటేశ్వరరావు ఉన్నారు.

ఆర్‌అండ్‌ఆర్‌ ప్యాకేజీపై హర్షం

ఏలూరు (టూటౌన్‌): జిల్లాలోని కుక్కునూరు మండలంలోని మరో 10 గ్రామాలకు ఆర్‌అండ్‌ఆర్‌ ప్యాకేజీ అమలు చేయబోతున్నట్టు అధికారులు ప్రకటించడంపై సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి హర్షం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 41.15 కాంటూరు లెవెల్‌ కుక్కునూరు మండలంలో 8 గ్రామాలు, వేలేరుపాడు మండలంలో 17 గ్రామాలకు మాత్రమే గతంలో ఆర్‌అండ్‌ఆర్‌ మాత్రమే వర్తింపచేసినట్లు తెలిపారు. కాంటూరుతో సంబంధం లేకుండా ఏటా కుక్కునూరులో మునిగిపోతున్న 35 గ్రామాలకు ఆర్‌అండ్‌ఆర్‌ వర్తింపచేయాలని సీపీఎం ఎప్పటి కోరుతుందని, 10 గ్రామాలకు అమలు చేయనుండటం హర్షణీయమన్నారు. కొండిన్యమూర్తి, మా ధవరం, బేస్తగూడెం, ఆంబోతులగూడెం, చెరువుకొమ్ముగూడెం, రావిగూడెం, యల్లప్పగూడెం, ఎ ద్రబోరు, గుండంబోరు, ముత్యాలమ్మపాడుకు ప్యాకేజీ వర్తించేందుకు గుర్తించారన్నారు.

98.23 శాతం ఈకేవైసీ పూర్తి

ఏలూరు(మెట్రో): జిల్లాలో రబీ సీజన్‌లో 2,36,148 ఎకరాల్లో ఈక్రాప్‌ నమోదు పూర్తి చేసినట్టు జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 4 వరకు ఈ క్రాప్‌ నమోదు చేశామని, ఇప్పటివరకూ 98.23 శాతం ఈకేవైసీ పూర్తిచేశామన్నారు. గత ఖరీఫ్‌లో 5.13 లక్షల ఎకరాల్లో ఈ క్రాప్‌ పూర్తికాగా 89 శాతం మేర ఈకేవైసీ చేశామని, రబీలో 9 శాతం ఎక్కువగా రైతుల ఈకేవైసీ పూర్తిచేశామన్నారు. ఆర్‌బీకేల వద్ద ఈనెల 17 వరకు సామాజిక తనిఖీ నిమిత్తం ఈక్రాప్‌ ముసాయిదా జాబితాను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. అలాగే గ్రామసభలు నిర్వహించి, ఆర్‌బీకే సిబ్బంది జాబితాలో ఉన్న రైతుల వివరాలను తెలియజేస్తారన్నారు. రైతులు అభ్యంతరాలు ఉంటే స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించి, లిఖితపూర్వకంగా తెలిజేయాలన్నారు. ఈ క్రాప్‌ సవరణకు ఇది ఆఖరి అవకాశమని, తుది జాబితా ప్రదర్శన తర్వాత మార్పులు ఉండవని స్పష్టం చేశారు.

వైఎస్సార్‌ సీపీ విజయదుందుభి

- ఎమ్మెల్సీలుగా కవురు, వంకా ఘన విజయం
- టీడీపీ, జనసేన, స్వతంత్రుల ఓట్లూ వైఎస్సార్‌ సీపీకే..
- చెల్లని ఓట్లు 25.. వీటిలో టీడీపీవి 20
- వాస్తవ బలానికి మించి 'ఫ్యాన్‌' ప్రభంజనం
- స్వతంత్రుల్లో ముగ్గురికి ఒక్క ఓటూ దక్కలేదు



ఎమ్మెల్సీలుగా గెలుపొందిన కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌కు అభినందనలు తెలుపుతున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు



ఏలూరు ఎంపీడీఓ కార్యాలయంలో స్ట్రాంగ్‌ రూమ్‌ను తెరుస్తున్న రిటర్నింగ్‌ అధికారి అరుణ్‌బాబు



ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్‌ ప్రసన్న వెంకటేష్

సాక్షిప్రతినిధి, ఏలూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని స్థానిక సంస్థల శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీ విజయకేతనం ఎగురవేసింది. కనీసం ఒక స్థానం దక్కించుకోవడానికి సరిపడా ఓట్లు కూడా లేని తెలుగుదేశం పార్టీ ఉద్దేశపూర్వకంగానే ఎన్నికలకు తెరతీసింది. పర్యవసానంగా టీడీపీ వాస్తవ బలం కూడా తగ్గిపోయేలా పోలింగ్‌ జరగడం విశేషం. అత్యధికంగా 25 చెల్లని ఓట్లు పోలయ్యాయి. వైఎస్సార్‌ సీపీ అభ్యర్థులు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌ ఘన విజయం సాధించారు. మొత్తం పోలైన 1,088 ఓట్లల్లో దాదాపు 90 శాతం ఓట్లలో వీరిద్దరే మొదటి ప్రాధాన్యతలో దక్కించుకున్నారు.

1,088 ఓట్లు : జిల్లాలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 13న పోలింగ్‌ జరగ్గా.. గురువారం ఉదయం ఏలూరులోని ఎంపీడీఓ కార్యాలయంలోని కౌంటింగ్‌ సెంటర్‌లో ఐదు టేబుళ్ల ద్వారా ఓట్ల లెక్కింపు నిర్వహించారు. మొత్తం 1,105 ఓట్లు ఉండగా నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్సీలు మంతెన సత్యనారాయణరాజు, షేక్‌ సాబ్జీతో పాటు మరో 14 మంది ఎంపీటీసీలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. దీంతో మొత్తం 1,088 ఓట్లు పోలయ్యాయి. వైఎస్సార్‌ సీపీ అభ్యర్థులుగా కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, తెరపైకి టీడీపీ అభ్యర్థి, తెరచాటున టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా వీరవల్లి చంద్రశేఖర్‌ పోటీ చేశారు.

ఐదు టేబుళ్లపై..

ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్‌ 9.30 గంటలకే ముగిసింది. పోలైన ఓట్లలో 25 చెల్లుబాటు కాలేదు. మొదటి టేబుల్‌లో 2, రెండో టేబుల్‌లో 8, మూడో టేబుల్‌లో 4, నాల్గో టేబుల్‌లో 4, ఐదో టేబుల్‌లో 7 ఓట్లు కలిపి 25 ఓట్లు చెల్లుబాటు కాలేదని అధికారులు ప్రకటించారు. మిగిలిన 1,063 ఓట్లలో మొదటి మూడు టేబుళ్లలో 200, 4వ టేబుల్‌లో 250, ఐదో టేబుల్‌లో 230 ఓట్లను లెక్కించారు. ఈ క్రమంలో మొదటి రౌండ్‌లోనే వైఎస్సార్‌ సీపీ అభ్యర్థులు కవురుకు 481, వంకాకు 460 ఓట్లు వచ్చాయి. టీడీపీ అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్‌కు 122 ఓట్లు దక్కాయి. టీడీపీకి సానుభూతిపరులుగా ఉంటూ స్వతంత్రులుగా బరిలో నిలిచిన గోరింక దాసు, దేవరల్లి ఆదాం, పసల వెంకటాచలంకు ఒక్క ఓటు కూడా రాలేదు.

50 ఓట్లు అధికంగా 'ఫ్యాన్‌'కు : వాస్తవానికి వైఎస్సార్‌ సీపీకి 891 ఓట్లు, టీడీపీ, జనసేనకు కలిపి 192 ఓట్లు మిగిలినవి స్వతంత్రులు ఉన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీ అభ్యర్థులకు 941 ఓట్లు పోలయ్యాయి. ఈ లెక్కన వాస్తవానికి మించి 50 ఓట్లు అధికంగా వచ్చాయి. టీడీపీ, జనసేన అభ్యర్థికి 192 ఓట్ల బలం ఉండగా 122 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. చెల్లని 25 ఓట్లలో 20 ఓట్లు టీడీపీవి, 5 ఓట్లు సీపీవిగా చెబుతున్నారు. ఇక జనసేన, టీడీపీ ఓట్లు వైఎస్సార్‌సీపీకి క్రాస్‌ అయ్యాయి. స్వతంత్రుల ఓట్లు కూడా అధికంగా వైఎస్సార్‌ సీపీకి పోలయ్యాయి.

ఎన్నికల ప్రక్రియ పూర్తి

పశ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యిందని ఎన్నికల రిటర్నింగ్‌ అధికారి, ఏలూరు జాయింట్‌ కలెక్టర్‌ పి.అరుణ్‌బాబు తెలిపారు. భారత ఎన్నికల సంఘం అనుమతితో కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌ ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందించామన్నారు.

ప్రతిపక్షాలకు చెంపపెట్టు



రిటర్నింగ్‌ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కవురు శ్రీనివాస్‌

ప్రతిపక్షాలకు ఈ విజయం చెంపపెట్టు లాంటిదని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రజాసంక్షేమానికి మద్దతు తెలపాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన తనను గెలిపించిందన్నారు. తనది రాజకీయ కుటుంబం కాదని, సాధారణ కుటుంబానికి చెందిన తనను ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించారని తెలిపారు. ఇప్పటివరకు జెడ్పీ చైర్మన్‌గా పనిచేశానని, ఇక నుంచి ఎమ్మెల్సీగా సమర్థవంతంగా పనిచేస్తానని చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమమే గెలిపించింది



రిటర్నింగ్‌ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వంకా రవీంద్రనాథ్‌

ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి మా విజయానికి కారణమైందని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్‌ అన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ సర్కారుకు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ఏ ఒక్కరినీ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించరని, ఎంఎస్‌ఎంఈ చైర్మన్‌గా ఉన్న తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

ప్రాజెక్టులకు పెన్నిధి

- బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు
- పోలవరానికి రూ.5,042.47 కోట్లు
- చింతలపూడి పథకానికి రూ.279 కోట్లు
- సాగునీటి పథకాలకు పెద్దపీట
- జిల్లాలో కొత్తగా జంతు వ్యాధి నిర్ధారణ కేంద్రాలు



పోలవరం ప్రాజెక్టు

సాక్షి ప్రతినిధి,ఏలూరు: సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యమిస్తూ జిల్లాలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేశారు. కొత్తగా అర్హులైన లబ్ధిదారులకూ మేలు జరిగేలా సంక్షేమ పథకాలకు భారీగా నిధులు విడుదల చేస్తూనే వ్యవసాయం, విద్య, వైద్యంతో పాటు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టుకు పెద్దమొత్తంలో నిధుల కేటాయింపులు జరిపారు. మొత్తంగా రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు పెద్దపీట వేశారు. జిల్లాలోని సాగునీటి రంగాన్ని గత పాలకులు పూర్తిగా విస్మరించగా వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు మొదలు ఎర్రకాల్వ వరకు ఏటా నిధులు కేటాయిస్తూ పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటోంది.

జిల్లాకు పెద్దపీట

- 2023–24 ఆర్థిక బడ్జెట్‌లో జిల్లాలో కీలక ప్రాజెక్టులకు చోటు దక్కింది. దీంతో పాటు వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో ఇంటిగ్రేటెడ్‌ ల్యాబ్‌లు మొదలు జంతు వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటుకు కేటాయింపులు చేశారు.
- వ్యవసాయ బడ్జెట్‌లోనూ జిల్లాకు ప్రాధాన్యం లభించింది. ఇప్పటికే అమలులో ఉన్న నవరత్నాల సంక్షేమ పథకాలకు భారీ కేటాయింపులతో పాటు అంగన్‌వాడీ స్కూళ్ల అభివృద్ధి, పాఠశాలలకు నిధులు కేటాయించారు.
- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకున్నారు.
- ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుకు రూ.5,042.47 కోట్లు కేటాయించారు. గతేడాది రూ.4,468 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.74 కోట్లు అదనంగా కేటాయించారు.
- చింతలపూడి ఎత్తిపోతల పథకానికి గతేడాది రూ.221 కోట్లు కేటాయించగా ఈ ఏడాది 279 కోట్లు కేటాయించారు.
- తాళ్లపూడి పథకానికి గతేడాది రూ.10 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.22 కోట్లు కేటాయించారు.
- కొవ్వాడ రిజర్వాయర్‌కు రూ.5.29 కోట్లు, ఎర్రకాల్వకు రూ.8.50 లక్షలు కేటాయింపులు జరిగాయి.
- పోలవరం ఎత్తిపోతల పథకానికి రూ.53.24 కోట్లు, గోదావరి డెల్టా వ్యవస్థకు రూ.22.67 కోట్లు కేటాయించారు.
- రాష్ట్రంలో కొత్తగా 340 సంచార పశువైద్యశాలలు, 154 జంతు వ్యాధినిర్ధారణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. జిల్లాలో ఇవి కూడా కొత్తగా ఏర్పాటు కానున్నాయి.
- వైఎస్సార్‌ అగ్రికల్చర్‌ ల్యాబ్‌లు ఖరీఫ్‌ నాటికి జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి.
- సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల సంఖ్య ఏటా పెరుగుతున్న క్రమంలో దానికి అనుగుణంగా కేటాయింపులు చేశారు.

ఫిషరీస్‌ వర్సిటీకి..



ఇది పేదల బడ్జెట్‌. సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ రూపొందించారు. గతేడాదితో పోలిస్తే ప్రజలకు మరింత మేలు జరిగేలా కేటాయింపులు ఉన్నాయి. వ్యవసాయంతో పాటు ఆక్వారంగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకున్నారు. నరసాపురంలో ఫిషరీస్‌ యూనివర్సిటీ పనులకు మరో రూ.27 కోట్లు ప్రతిపాదించారు.

–ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్‌విప్‌

సాగునీటి రంగానికి..



జిల్లాలో అభివృద్ధితో పాటు సాగునీటి ప్రాజెక్టులకు ఎక్కువగా నిధులు కేటాయించారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,042 కోట్లతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు భారీగా నిధులు ఇచ్చారు. సంక్షేమ పథకాలకు కూడా కేటాయింపులు పెంచారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అందే వినతుల పరిష్కారానికి ప్రాధాన్యమిచ్చారు.

– ఆళ్ల నాని, ఏలూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి

పేదలకు వరంలా..



సీఎం జగన్‌ పాలన పేదలకు వరంలా ఉంది. బడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారు. గత ప్రభుత్వాలు విస్మరించిన సంక్షేమాన్ని ముఖ్యమంత్రి తూచా తప్పకుండా అమలు చేస్తున్నారు. ఈ మేరకు నిధులు కేటాయించారు. పాఠశాలల్లో చిన్నారుల మధ్యాహ్న భోజనానికి అదనంగా రూ.1,000 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

– చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి

ఇళ్ల నిర్మాణానికి..



రాష్ట్ర బడ్జెట్‌ ప్రజారంజకంగా ఉంది. పేదల గృహ నిర్మాణాలకు రూ.5,600 కోట్లను కేటాయించడం ద్వారా ప్రభుత్వ చిత్తశుద్ధిని మరోసారి తెలియజేశారు. విద్య, వైద్యంతో పాటు గడపగడపకు సమస్యల పరిష్కారానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం శుభపరిణామం. పారిశ్రామికాభివృద్ధికి కూడా ప్రాధాన్యమిచ్చారు.

– గ్రంధి శ్రీనివాస్, ఎమ్మెల్యే, భీమవరం

జనరంజకంగా..



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాల సంక్షేమానికి, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చారు. వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు పరిశ్రమలు, వాణిజ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగానికి కేటాయింపులు ఉన్నాయి. పేదలకు సీఎం జగన్‌కు ఉన్న చిత్తశుద్ధిని ఇది తెలియజేస్తోంది.

– మేకా వెంకట ప్రతాప్‌ అప్పారావు, ఎమ్మెల్యే, నూజివీడు

ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా..



బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అందరికీ ఆమోద యోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాల నిర్మాణం కోసం రూ.36.39 కోట్లు, వైఎస్సార్‌ నేతన్న నేస్తం కోసం రూ.200 కోట్లు, జగనన్న అమ్మఒడి పథకానికి రూ.6,500 కోట్లు కేటాయించడం చాలా గర్వంగా ఉంది.

–దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్‌), ఎమ్మెల్యే, కైకలూరు

ఎస్సీల అభివృద్ధికి..



అన్ని వర్గాలకు సంతృప్తినిచ్చేలా బడ్జెట్‌ ఉంది. పేదలు, మహిళలు, రైతుల సంక్షేమానికి, విద్యకు పెద్దపీట వేశారు. ఎస్సీల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ముఖ్యమంత్రి జగన్‌ ప్రసంగానికి అద్దంపట్టేలా బడ్జెట్‌లో కేటాయింపులు ఉండటం విశేషం. రాష్ట్రం మరింత వృద్ధిరేటు సాధించేలా బడ్జెట్‌ ఉంది.

– ఉన్నమట్ల ఎలీజా, ఎమ్మెల్యే, చింతలపూడి

ఎన్నికలు ఏవైనా వైఎస్సార్‌ సీపీదే గెలుపు

ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని



వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌

ఏలూరు టౌన్‌: రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా విజయం వైఎస్సార్‌ సీపీదేనని.. ప్రజలందరి ఆశీస్సులతో 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ తిరుగులేని విజయాన్ని అందుకుని సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. గురువారం ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలుగా విజయం సాధించిన కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌ ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరిద్దరినీ ఆళ్ల నాని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో నూతన అధ్యాయాన్ని లిఖిస్తూ సీఎం జగన్‌ చరిత్ర సృష్టించబోతున్నారన్నారు. సంక్షేమ పాలనకు యావత్తు ప్రజానీకం అండగా నిలుస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలం లేదని తెలిసినా ప్రతిపక్ష నేత చంద్రబాబు అభ్యర్థులను నిలబెట్టి కుటిల ప్రయత్నాలు చేసినా.. ఓటర్లు సమర్థంగా తిప్పికొట్టారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తాము అఖండ విజయాన్ని సాధిస్తామనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. డీసీఎంఎస్‌ మాజీ చైర్మన్‌ యడ్ల తాతాజీ, జిల్లా బీసీ సెల్‌ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు, చెల్లెం ఆనంద్‌ప్రకాష్, నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్‌ నెరుసు చిరంజీవి, వైస్‌ చైర్మన్‌ కంచన రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్‌ మంచెం మైబాబు, మధ్యాహ్నపు బలరాం, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, కో–ఆప్షన్‌ సభ్యుడు ఎస్‌ఎంఆర్‌ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్‌ చింతలపూడి ఏఎంసీ చైర్మన్‌ జానకీ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇంటర్‌ పరీక్షలకు 32,668 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సీనియర్‌ ఇంటర్‌ థియరీ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా 106 కేంద్రాల్లో 33,638 మంది విద్యార్థులకు 32,668 మంది హాజరయ్యారు. ఏలూరు జిల్లాలో 39 కేంద్రాల్లో 10,809 మంది విద్యార్థులకు 10,477 మంది హాజరయ్యారు. 1,615 మంది ఒకేషనల్‌ విద్యార్థులకు 1,487 మంది హాజరయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాలో 52 కేంద్రాల్లో 14,897 మంది జనరల్‌ విద్యార్థులకు 14,584 మంది, 1,539 మంది ఒకేషనల్‌ విద్యార్థులకు 1,436 మంది హాజరయ్యారు. తూర్పుగోదావరి జిల్లాలో 15 కేంద్రాల్లో 4,097 మంది జనరల్‌ విద్యార్థులకు 4,038 మంది, 681 ఒకేషనల్‌ విద్యార్థులకు 646 మంది హాజరయ్యారు. మొత్తంగా 97 శాతం హాజరు నమోదైంది.

కాపీ కొడుతూ పట్టుబడ్డ చైతన్య విద్యార్థి

కొవ్వూరులోని ప్రభుత్వ బాలికల జూనియర్‌ కళాశాలలో జరిగిన పరీక్షలో కొవ్వూరు చైతన్య కళాశాల విద్యార్థి మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడ్డాడు. అతడిని మిగిలిన పరీక్షలు రాయకుండా బోర్డు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సంఘటన మినహా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియెట్‌ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.చంద్రశేఖరబాబు తెలిపారు.

మద్ది ఆదాయం రూ.27.58 లక్షలు

జంగారెడ్డిగూడెం రూరల్‌: గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 49 రోజులకు రూ.27,58,946 నగదు లభించినట్టు ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. దేవదాయ శాఖ తనిఖీదారు (తాడేపల్లిగూడెం) ఎ.సుజన్‌కుమార్‌ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించామన్నారు.

ప్రైవేట్‌ వైద్య కేంద్రాల నమోదు తప్పనిసరి

భీమవరం (ప్రకాశంచౌక్‌): జిల్లాలోని ఆస్పత్రులు, నర్సింగ్‌ హోమ్‌లు, పాలీక్లినిక్‌లు, ల్యాబ్‌లు, స్కానింగ్‌ సెంటర్లు, ఏఆర్‌టీ–సరోగసి, ఫిజియోథెరపీ, మెడికల్‌ క్లినిక్‌లు, డెంటల్‌ హాస్పిటల్స్‌ తదితర ప్రైవేటు వైద్య సంస్థలు ఆంధ్రప్రదేశ్‌ వైద్య, క్లినికల్‌ ఎస్టాబ్లిష్‌మెంట్‌ చట్టం పరిధిలో నమోదు చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్‌ డి.ఉమామహేశ్వరరావు తెలిపారు. నెలాఖరులోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌ పోర్టల్‌ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. లేకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

30న రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

సాక్షి, భీమవరం: వైఎస్సార్‌సీపీ నాయకుడు, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు దివంగత ఎన్‌వీఆర్ దాస్ స్మారక రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలను ఈనెల 30న భీమవరంలో ఏర్పాటు చేస్తున్నట్టు బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బిక్కిన శ్రీనివాస్ చెప్పారు. గురువారం భీమవరం ఎల్‌హెచ్ టౌన్ హాల్లో వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఎంపిక చేసిన సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు.

శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయము
గోపీనాథపట్నం (గ్రా), ఉంగుటూరు (మం), ఏలూరు జిల్లా
e-Procurement Tender
NIT NO.94/SE/2022-23
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
కార్యనిర్వహణాధికారి

శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయము
గోపీనాథపట్నం (గ్రా), ఉంగుటూరు (మం), ఏలూరు జిల్లా
e-Procurement Tender
NIT NO.93/SE/2022-23
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
కార్యనిర్వహణాధికారి

శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి), ఏలూరు జిల్లా
Website : www.dwarakatirumala.org e-mail: eo_dwarakatirumala@yahoo.co.in
E-Procurement Tender Notice
REV65-OPOMOEOFF/1/2023-D1 dt.16-03-2023
శ్రీ స్వామివారి దేవస్థానమునకు అవసరమగు పూలు మరియు పూల దండలు ది.01.04.2023 నుండి ది.31.03.2024 వరకు ఒక సంవత్సర కాలపరిమితికి (4వ పిలుపు) సరఫరా చేయుటకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ మరియు సీల్డ్ టెండర్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరముల కొరకు www.apeprocurement.gov.in నందు తెలుసుకొనగలరు.
సీల్డ్ టెండర్ షెడ్యూల్ ప్రారంభ తేది : 17-03-2023 నుండి 23-03-2023 వరకు
సీల్డ్ టెండర్ టెక్నికల్ బిడ్ తెరచు తేది : ది.24-03-2023 ఉదయం 10.00 నుండి 11.00 గం.ల వరకు
ఫోన్ నెం. : 91105 63606, 75690 66667, 90375 67894.
శ్రీ యస్.వి.సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
వి.త్రినాథరావు, జాయింట్ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

నగరపాలక సంస్థ, ఏలూరు
బహిరంగ వేలము నోటీసు
ROC No.39255/2023/A1 Dt.15.03.2023
ఏలూరు నగరపాలక సంస్థ ఆధీనములోగల వివిధ మార్కెట్ల యందు 2023-2024 సంవత్సరమునకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ 11. తేది : 15.03.2023 నందలి నిబంధనలు ప్రకారము ది.01.04.2023 నుండి ది.31.03.2024 వరకు గల 12 నెలల కాలమునకు గాను వివిధ మార్కెట్ల యందు ఆశీలు వసూలు చేసుకొను గుత్తహక్కు లీజుకిచ్చుటకు ది.27.03.2023 సోమవారం ఉదయం గం.11.00 లకు బహిరంగా వేలము నిర్వహించబడును. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. సంప్రదించవలసిన ఫోన్ నెం.98499 07144, 70131 87783, 94929 74794.
కమీషనరు,
నగరపాలక సంస్థ, ఏలూరు

నిండైన నిద్ర.. ఆరోగ్యానికి రక్ష



రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్ర ఆందోళనకరమే

- గుండె, మెదడు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- నేడు ప్రపంచ నిద్ర దినోత్సవం

మనిషి తన జీవితంలో మూడింట ఒక వంతు నిద్రలోనే గడుపుతాడు. నిద్ర తమ జీవితంలో చాలా సమయాన్ని తమకు తెలియకుండానే గడిచిపోయే పరిస్థితి కల్పిస్తోందని పలువురు అపోహ పడుతుంటారు కూడా. నిజం ఏమిటంటే.. నిద్ర కోసం కేటాయించే సమయం మనిషి ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుంది. తద్వారా మిగిలిన సమయాన్ని ఆరోగ్యంగా, ఉత్సాహంగా గడపడానికి అవకాశం కల్పిస్తుంది. మనిషి ఆరోగ్యానికి నిద్ర అత్యవసరం అన్న విషయాన్ని గుర్తించడం తప్పనిసరి. ప్రపంచ నిద్ర దినోత్సవాన్ని ఏటా మార్చి నెల మూడో శుక్రవారం నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా నిద్ర వల్ల ఉపయోగాలు, నిద్ర లేమి వల్ల కలిగే రుగ్మతల గురించి తెలుసుకుందాం.

సాక్షి, పశ్చిమగోదావరి డెస్క్ : మనిషి ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం. నిద్ర లేమి మనిషి మెదడు, గుండె ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. దీనివల్ల మనిషి అనేక ప్రాణాంతక పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. మనిషి సగటు నిద్ర 7 నుంచి 8 గంటలతో పోలిస్తే.. చిన్న నిద్ర అంటే రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్ర ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముంటుందని పలు అధ్యయనాలు వెల్లడించడం గమనార్హం. మద్యం తాగినవారు తమ శరీరంపై, మెదడుపై నియంత్రణ ఎంతగా కోల్పోతారో.. నిద్ర లేకపోతే అంతే సమస్యతో ఇబ్బంది పడతారని చెబుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎంత ఎక్కువగా ఉంటుందో, నిద్ర లేమితో వాహనాలు నడపడం వల్ల కూడా అంతే స్థాయిలో ఉంటుందని వివరిస్తున్నారు. ఆహార లేమి కంటే.. నిద్ర లేమి మనిషిని త్వరగా చంపేస్తుందంటే.. మనిషి ఆరోగ్యానికి నిద్ర ఎంత అవసరమో గుర్తించాలి. నేడు సాంకేతికత అందుబాటులోకి వచ్చిన క్రమంలో ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్‌కి అతుక్కుపోతున్నారు. సమయమంతా సెల్‌ఫోన్లలోనే గడిపేస్తున్నారు.

ప్రయోజనాలు ఇలా..



- తగినంత నిద్ర.. ఒత్తిడిని తగ్గించడానికి, రోజును తాజాగా ప్రారంభించడానికి సహాయపడుతుంది.
- నిద్ర వల్ల మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది. దానివల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది.
- శరీరంలో రోగ నిరోధక శక్తిని అభివృద్ధి చేస్తుంది.
- నాడీ వ్యవస్థ సరిగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది.
- హార్మోన్ల ఉత్పత్తి, నియంత్రణ.. నిద్ర వల్ల సక్రమంగా జరుగుతుంది.



సమస్యలు ఇవీ...

- నిద్ర లేమి వల్ల జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది.
- రోజంతా అలసటగా ఉంటారు.
- పని సామర్థ్యంపై ప్రభావం పడుతుంది.
- మెదడు, గుండెపై ఒత్తిడి పెరుగుతుంది.
- తగినంత నిద్ర లేకుండా రోజువారీ కార్యకలాపాలను కొనసాగిస్తే దీర్ఘకాలిక, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురవ్వచ్చు.
- అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, గుండె వైఫల్యం లేదా స్ట్రోక్ వంటివాటికి అవకాశం ఎక్కువ.
- ఊబకాయం వచ్చే అవకాశం ఉంటుంది.
- రోగ నిరోధక వ్యవస్థ పనితీరు దెబ్బతింటుంది.
- దీర్ఘకాలిక నిద్ర లేమి మనిషి రూపాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. కళ్ల కింద ముడతలు, నల్లటి వలయాలకు దారితీసే అవకాశముంది.

వయసు	రోజుకు కావలసిన సగటు నిద్ర
పురిటి బిడ్డ సుమారు	17 గంటలు
1-12 నెలలు	12-15 గంటలు
1-2 సంవత్సరాలు	11-14 గంటలు
3-5 సంవత్సరాలు	10-13 గంటలు
6-13 సంవత్సరాలు	9-11 గంటలు
14-17 సంవత్సరాలు	8-10 గంటలు
18-64 సంవత్సరాలు	7-9 గంటలు
65 సంవత్సరాలు.. ఆపైన	7-8 గంటలు
గర్భిణులు	8 + గంటలు

అది కూడా నిద్ర లేమి సమస్యకు ఒక కారణంగా మారుతోంది. ఇటీవల ఒక నివేదిక ప్రకారం యాంటీ డిప్రెసెంట్, యాంటీ యాంగ్జయిటీ, నిద్రలేమి నిరోధక మందుల వాడకం 21 శాతం మేరకు పెరిగినట్టు వైద్యులు చెబుతున్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో కోవిడ్-19 మహమ్మారి ప్రారంభ దశ నుంచి ఎక్కువగా కొత్త నిద్ర సవాళ్లను ఎదుర్కొంటున్నట్టు 70 శాతం మంది తెలిపారు. 68 శాతం మంది రాత్రి సమయంలో మేల్కొనడం ఒక సవాలని చెబుతుండగా కోవిడ్ మహమ్మారి ప్రతికూల ప్రభావం చూపుతోందని 37 శాతం మంది వెల్లడించారు.

ఎంత నిద్ర అవసరమంటే...

సామాన్యంగా పిల్లలకు పెద్దల కంటే ఎక్కువగా నిద్ర అవసరం. ఇది వారి శారీరక పెరుగుదలకు, మానసిక అభివృద్ధికి తప్పనిసరి. అప్పుడే పుట్టిన పిల్లలైతే సుమారు 17 గంటల నిద్ర అవసరం. వారు పెరుగుతున్న కొద్దీ ఇది తగ్గిపోతుంది.

నిద్రలేమి ఒక రుగ్మత



నిద్రలేమి అనేది ఒక రుగ్మత. దీని వల్ల ఊబకాయం, డయాబెటిస్, హృదయ సంబంధ వ్యాధులు, రక్తపోటు, అలసట, చికాకు, కోపం, మైగ్రేన్, డిప్రెషన్ వచ్చే అవకాశాలు ఎక్కువ. రోజుకు కనీసం 6 నుంచి 8 గంటలు నిద్రపోవడం చాలా అవసరం. ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో నిద్రలేమి వల్ల వచ్చే వ్యాధులకు సంబంధించి ప్రతి నెలా 250 నుంచి 300 కేసులు వస్తున్నాయి. ముఖ్యంగా యువత రాత్రిపూట నిద్రపోకుండా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, టీవీలు చూసే అలవాటును తగ్గించుకోవడం మంచిది.

– డాక్టర్ బి.రవికుమార్, న్యూరో సర్జన్, ఏలూరు ప్రభుత్వాస్పత్రి

చిన్నారులను ఫోన్‌కు దూరంగా ఉంచాలి



చిన్నారులు సెల్‌ఫోన్, ట్యాబ్, టీవీలను ఎక్కువగా వినియోగించడం వల్ల కంటిలోని సబ్ కార్డిజమ్ దెబ్బతినే ప్రమాదం ఉంది. వీటి వినియోగం వల్ల కళ్లలోకి ఆ కిరణాలు పడటంతో నిద్రలేమి తలెత్తుతుంది. చిన్నారులను తల్లిదండ్రులు నిర్దిష్టమైన సమయానికి నిద్రపోయే విధంగా చూడాలి. నిద్రలేమి వల్ల చదువుల్లో వెనుకబడే పరిస్థితి ఎక్కువగా ఉంటుంది.

– డాక్టర్ పి.శ్రీనివాస్, ఆర్ఎంఓ, చిన్న పిల్లల వైద్య నిపుణుడు, ఏలూరు ప్రభుత్వాస్పత్రి

మంచి నిద్ర కోసం జాగ్రత్తలు ఇలా..

- నిత్యం నిద్ర పోవడానికి, తిరిగి లేవడానికి ఒక సమయాన్ని కేటాయించుకోవడం ఉత్తమం.
- నిద్ర వేళ మద్యం, టీ, కాఫీ వంటివి తీసుకోకూడదు.
- టీవీని ఆఫ్ చేయాలి.
- నిద్రపోయే ముందు సెల్‌ఫోన్ చూడొద్దు.
- నిద్రపోయే సమయానికి కనీసం రెండు గంటల ముందే భోజనం ముగించాలి.
- రోజులో తగినంత శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి.

క్రీడా పోటీల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

పెనుమంట్ర: మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్, కల్చరల్ అండ్ లిటరసీ మీట్-2023లో ఉత్తమ ప్రతిభ చూపి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీకాకుళం జిల్లాలోని వ్యవసాయ కళాశాలలో ఈ నెల 1 నుంచి 4 వరకు 21 వ్యవసాయ పాలిటెక్నిక్‌లకు చెందిన 420 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను మార్టేరులో గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్ అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో కూడా రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విజయానికి కారకులైన పీడీ కె.శ్రీనివాసరెడ్డి, స్టూడెంట్స్ యాక్టివిటీ ఇన్‌చార్జ్ సీహెచ్ గణపతిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎం.దక్షిణామూర్తి, అకడమిక్ వ్యవహారాల ఇన్‌చార్జ్ డాక్టర్ వై.సతీష్, శాస్త్రవేత్తలు అభినందించారు.



మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో విజేతలను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

డ్వాక్రా సంఘాల రుణాలు స్వాహా

కైకలూరు మండలం శృంగవరప్పాడులో బుక్‌కీపర్ మాయాజాలం

కైకలూరు: కొల్లేరు తీరంలో డ్వాక్రా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల స్వాహా ఘటన వెలుగు చూసింది. డ్వాక్రా సభ్యుల నుంచి బుక్‌కీపర్ రూ.లక్షల్లో దండుకుంది. కైకలూరు మండలంలోని కొల్లేరు గ్రామమైన శృంగవరప్పాడులో దాదాపు 50 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. వీరు ఆలపాడు యూనియన్ బ్యాంకు, కైకలూరు కేడీసీసీ బ్యాంకుల నుంచి రూ.లక్ష నుంచి రూ. 20లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. ప్రతి నెల కొన్ని డ్వాక్రా సంఘాలు శృంగవరప్పాడుకు చెందిన బుక్‌కీపర్ సైదు కల్యాణికి నెలనెలా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం ఇస్తున్నారు. ఆలపాడు యూనియన్ బ్యాంకు వద్దకు వెళ్ళిన కొన్ని డ్వాక్రా సంఘాల సభ్యులు రుణకాలపరిమితి తీరడంతో కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. దీంతో బ్యాంకు సిబ్బంది మీ సంఘాలకు ఇంకా అప్పు ఉందని చెప్పడంతో కంగుతిన్నారు. విషయం తెలియడంతో బుక్‌కీపర్ పరారైంది. డ్వాక్రా సంఘాలకు బ్యాంకులు రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకూ రుణాలు ఇచ్చాయి. గ్రూపు సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి పేరిట అదనంగా రుణం తీసుకుని బుక్‌కీపర్ దోచుకుంది. మరోవైపు బుక్ కీపర్ ఏం తెలీయనట్టుగా నెలనెల డ్వాక్రా సంఘాల సభ్యులు ఇస్తున్న నగదును బ్యాంకు రుణం కింద జమచేస్తోంది. ఈ నేపథ్యంలో డ్వాక్రా రుణాల స్వాహా విషయమై మండల ఏపీఎం సత్యనారాయణను వివరణ అడగగా ఆలపాడు యూనియన్ బ్యాంకు మేనేజరు దివ్య, సీసీ విజయలక్ష్మీలు శృంగవరప్పాడులో డ్వాక్రా సంఘాల సభ్యులతో గురువారం సమావేశమయ్యారన్నారు. గ్రామంలో 4 గ్రూపుల కు సంబంధించి రూ.3.40 లక్షల బకాయి చెల్లించాలని గుర్తించారన్నారు. అయితే ఎంత సొమ్ము స్వాహా అయిందో పూర్తి స్థాయి విచారణ అనంతరం తేలుతుందన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీకి కలిదిండి విద్యార్థిని

కైకలూరు(కలిదిండి): రొయ్యల చెరువులో మేత చల్లేందుకు సెన్సార్‌తో కూడిన యంత్రాన్ని తయారు చేసిన కలిదిండి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. పదో తరగతి విద్యార్థి బత్తిన కీర్తిశ్వరి ఈ ఘనత సాధించింది. గైడ్‌గా బయాలజీ టీచర్ ఎం.రామకృష్ణ వ్యవహరించారు. ఈ ప్రాజెక్టుకు ఆటోమేటిక్ ఫీడర్ ఫర్ ప్రాన్ కల్చర్ పేరును పెట్టారు. ఇన్నొవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూయట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్(ఇన్‌స్పైర్), మిలియన్ మైండ్స్ ఆగ్మెంటింగ్ నేషనల్ ఆస్పిరేషన్ నాలెడ్జ్ (మనక్) సంస్థలు సంయుక్తంగా పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి దేశ స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ నిర్వహణలో విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో మంగళ, బుధవారాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయి ప్రాజెక్టుల ఎంపిక జరిగింది. రాష్ట్ర స్థాయిలో కాకినాడ వేదికగా ఈ నెల 23, 24 తేదీల్లో ఎంపికలు జరగనున్నాయి.



మేత చల్లేందుకు రూపొందించిన ఆటోమెటిక్ ఫీడర్ ఫర్ ప్రాన్ కల్చర్ యంత్రంతో విద్యార్థి కీర్తీశ్వరి, గైడ్ రామకృష్ణ

యంత్రం పనిచేసే విధానం ఇలా

సాధారణంగా రొయ్యల చెరువులలో మేత చల్లడానికి పడవల్ని వాడతారు. పడవపై వెళ్లే కూలీకి రోజుకు రూ.800 చెల్లిస్తున్నారు. చెరువు నీటిలో రొయ్యల కదలికల ఆధారంగా సెన్సర్‌తో రూపొందించిన యంత్రం మేతను చల్లుతుంది. చెరువు చుట్టూ చల్లడానికి స్పీడ్ పెంచేలా స్విచ్ బాక్సు ఉంటుంది. ఈ యంత్రం తయారికి కేవలం రూ.4,300 ఖర్చయ్యింది. చెరువు విస్తీర్ణం మేరకు యంత్రాన్ని పెద్దగా చేసుకునే అవకాశం ఉంది.

రెండు ప్రాణాలు తీసిన కూర తగవు

నవాబుపాలెంలో రైలు కిందపడి తల్లీకొడుకు మృతి



మృతురాలు బొండాడ సుబ్బమ్మ(65)



మృతుడు బొండాడ వెంకటేశ్వరరావు (47)

తాడేపల్లిగూడెం : పక్షవాతంతో మంచానపడ్డ భర్త.. మతిస్థిమితం లేని కొడుకు.. కాయకష్టం చేసి వారిని పోషిస్తున్న తల్లి.. అలాంటి కుటుంబంలో కూర విషయంలో వచ్చిన చిన్న తగవు ఇద్దరి ప్రాణాలు బలితీసుకుంది. ఈ హృదయ విదారక ఘటన తాడేపల్లిగూడెం రైల్వే పోలీసు పరిధిలోని నవాబుపాలెంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన బొండాడ అప్పారావు, సుబ్బమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. వారిలో చిన్న కుమారుడైన వెంకటేశ్వరరావు (47) మానసిక సమస్యతో ఇబ్బందిపడుతున్నాడు. ఈ నేపథ్యంలో వెంకటేశ్వరరావు భార్య తన ఇద్దరు కూతుళ్లతో కలిసి భర్తకు దూరంగా హైదరాబాద్‌లో ఉంటోంది. సుబ్బమ్మ భర్త అప్పారావుకు పక్షవాతం రావడంతో మంచానికి పరిమితమయ్యాడు. అప్పటి నుంచి మంచానపడ్డ భర్తను, మతిస్థిమితం లేని కొడుకును కుల వృత్తి చేసుకుంటూ సుబ్బమ్మ (65) పోషిస్తోంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి కుమారుడు వెంకటేశ్వరరావుకు భోజనం పెట్టిన సమయంలో కూర వేయలేదని తల్లిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయంలో గురువారం ఉదయం కూడా తల్లీకొడుకుల మధ్య గొడవ జరిగింది. వెంకటేశ్వరరావు తాను చనిపోతానంటూ ఇంటి పక్కనే ఉన్న రైలు పట్టాలపైకి పరుగుపెట్టాడు. అతనిని వారించి వెనక్కి తీసుకువచ్చేందుకు సుబ్బమ్మ అతని వెంట పరుగుతీసింది. అదే సమయంలో రాజమండ్రి వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ తల్లీ కొడుకులను ఢీకొనడంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. ట్రాక్‌పై వారి శరీరాలు గుర్తుపట్టని విధంగా మారాయి. రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చోరీ కేసులో జైలుశిక్ష

సాక్షి, భీమవరం: బైక్‌ల దొంగతనం కేసులో రాయలం గ్రామానికి చెందిన అనుపోజు కృష్ణవంశీకి 8 నెలల జైలు, రూ.500 జరిమానా విధించినట్లు టూటౌన్ పోలీసులు చెప్పారు. అదనపు జూనియర్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ రెండు కేసులకు సంబంధించి ఈ జైలు శిక్ష విధించారని తెలిపారు.

ఉగాది వేడుకలకు శ్రీవారి క్షేత్రం ముస్తాబు



ద్వారకాతిరుమల: నూతన సంవత్సరాది పర్వదినానికి శ్రీవారి క్షేత్రం ముస్తాబవుతోంది. ఈ ఏడాది ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. అందులో భాగంగా స్థానిక ఉగాది మండపాన్ని ఇప్పటికే రంగులతో ముస్తాబు చేశారు. ప్రస్తుతం మండప పరిసర ప్రాంతాలను సుందరీకరించే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈనెల 22న శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆ రోజు సాయంత్రం ఉభయదేవేరులతో శ్రీవారు మండపంలో కొలువై భక్తులకు దర్శనమిస్తారు. ఆ సమయంలో అర్చకులు, పండితులు పంచాంగ శ్రవణం జరుపుతారు. ఉగాది మండపం వద్ద పండిత సత్కారం, తీర్థప్రసాద వినియోగం జరుగుతుందని భక్తులు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు కోరారు.

గాయపడ్డ విద్యార్థులకు తణుకులో చికిత్స



తణుకులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

తణుకు: ఉండ్రాజవరం మండలం వేలివెన్నులోని ఒక ప్రైవేట్ కళాశాల బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు తణుకులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిడదవోలు మండలం మునిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో లారీని కళాశాల బస్సు ఢీకొట్టినట్టుగా ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గురువారం తణుకులోని ఇంటర్మీడియేట్ పరీక్ష రాసి తిరిగి కళాశాలకు బస్సులో వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో గాయపడిన సుమారు 15 మంది విద్యార్థులను తణుకులోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స నిమిత్తం చేర్పించారు. వీరికి ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించివేశారు. ఉండ్రాజవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE
■ తణుకు పట్టణానికి అతి సమీపంలో తేతలి గ్రామంలో సుమారుగా 250 చ॥గ॥ దక్షిణం పేసింగ్ గల స్థలం అమ్మబడును. (నో బ్రోకర్స్) సంప్ర: 9397912589 [P-753]

Services
■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5687]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786694]

ASTROLOGY
■ శ్రీ బాలాజీ అనుగ్రహ జ్యోతిష్య పీఠం పండిట్: శ్రీ బాలాజీ అనుగ్రహ ఆరదనతో విద్య, ఉద్యోగం, భార్యా భర్తల గొడవలు, కోర్టు కేసులు, వ్యాపారం, సంతానం, సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కారం. Ph: 9902893454 [H-793586]

Wanted
■ భీమవరంలోని రామ్ రాజ్ కాటన్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు సేల్స్ బాయ్స్ కావలెను. క్యాష్ కౌంటర్ నందు పని చేయుటకు లేడీస్ అండ్ జెంట్స్ కావలెను. వ: 18 నుండి 35. 9963594374, 08816 221147 [P-749596]
■ తణుకు స్పిన్నింగ్ మిల్లు నందు క్వాలిఫైడ్ అకౌంటెంట్ కావలెను. ఎక్స్‌పీరియన్స్ 10-20 సంవత్సరాలు (టెక్స్ టైల్స్ రంగంలో) సంప్ర: 9603433334 [P-1214851]
■ బిస్లరి వాటర్ ఏజెన్సీ భీమవరంలో పనిచేయుటకు TATA A/c లకి డ్రైవర్స్ సేల్స్‌మెన్స్ కావలెను. భీమవరం. సంప్రదించండి : 99482 31707. [P-755]
■ గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన. నిరుద్యోగులు, గృహిణులు, 18+ అందరూ అర్హులే. ✆ 70132 84875 [B-972]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190596]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795232]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
DE PAUL COLLEGE
DUGGIRALA, ELURU
Teaching Staff Vacancy
Computer Science, Chemistry, Mathematics, Botany, Zoology, Commerce, Civics, Economics, Physics, Telugu, Sanskrit.
Contact No. : 96569 31438
E Mail: robinkvc@gmail.com

WANTED
ADITYA is looking for Trained - Qualified - Experienced - Resourceful and Passionate educators to teach for the Academic Year 2023-24
PRE-PRIMARY: MOTHER TEACHERS, ASSOCIATE TEACHERS
PRIMARY - MIDDLE - HIGH SCHOOL: ALL SUBJECTS
DETAILS OF RECRUITMENT
Date of Written Test: 18th (SAT) to 19th (SUN)
Time of Written Test: 9 AM to 5 PM
ATTRACTIVE SALARY FOR THE DESERVING CANDIDATES
Interested candidates may send their resume to schoolscareer@aditya.ac.in
ATTEND WRITTEN TEST AT YOUR NEAREST BRANCH
ADITYA SCHOOLS
PALAKOL – Brodipeta – 9963176663
NARASAPURAM – Karthikeya Nagar – 9701676661
TADEPALLIGUDEM – Mahalaxmi Nagar – 8367576661

Bharatiya Vidya Bhavan
VIDYAPURI-PALAKOL
STATE SYLLABUS
(Sponsored by Rice Millers" Educational & Cultural Society, Palakol)
WANTED
Applications are invited for the following Teachers:
- SOCIAL SCIENCE: (Graduation with B.Ed., proficiency in English, Computer Knowledge, Minimum 3 years of experience).
- MATHEMATICS: (Graduation with B.Ed., proficiency in English, Computer Knowledge, Minimum 3 years of experience).
- HINDI: (Graduation / relevant Qualification with HPT., Minimum 3 years of experience).
- TELUGU/SANSKRIT: (Graduation / relevant Qualification with TPT.,Minimum 3 years of experience).
- MOTHER TEACHER: (Graduation with B.Ed. or D.Ed. proficiency in English, Computer Knowledge, Minimum 3 years of experience).
- PRE-PRIMARY: (Graduation with B.Ed. or D.Ed. or Montessori Training,proficiency in English, Computer Knowledge, Minimum 3 years of experience).
- COMPUTER: (Graduation, proficiency in English, Minimum 3 years of experience).
- LIBRARIAN: (BLIS, proficiency in English, Computer Knowledge).
Age: Below 40 years. [For all posts]
We are looking for committed and devoted staff Apply within 15 days to bvb_pkl@rediffmail.com
P.R.K.Gopala Raju, Secretary